క్లుప్తంగా

కల్తీ ఎరువులను సహించం



ఎరువులు తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ వినూత్న

లింగపాలెం: కల్తీ ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే సహించేది లేదని నూజివీడ్ సబ్ కలెక్టర్ బి.వినూత్న హెచ్చరించారు. గురువారం లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో ఎరువుల డిపోను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్‌లోని ఎరువులను, రికార్డులను పరిశీలించారు. స్ప్రేయింగ్ యూరియా ఎక్కువగా వాడేందుకు అలవాటు పడాలన్నారు. రైతులకు ఇచ్చే ఎరువులకు విధిగా బిల్లులు చెల్లించాలని షాపుల యాజమాన్లను ఆదేశించారు. నాణ్యమైన ఎరువులు, పురుగు మందులను విక్రయించాలన్నారు. రైతులకు ఎరువులు ఇబ్బందులు ఉండవని తెలిపారు. తహసీల్దార్ షా, వ్యవసాయ శాఖ ఏడీఏ సుబ్బారావు, ఏఓ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు. తొలుత సబ్ కలెక్టర్ ఎంపీడీఓ కార్యాలయంలో ప్రభుత్వ పథకాల పనితీరుపై సమీక్షించారు.

రోడ్డుకు మరమ్మతులు

జంగారెడ్డిగూడెం: స్థానిక ఫైర్‌స్టేషన్ పక్కన అధ్వానంగా ఉన్న రోడ్డుకు గురువారం మరమ్మతులు చేశారు. చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి ఆదేశాలతో కౌన్సిలర్ నేకూరి కిషోర్ పర్యవేక్షణలో మరమ్మతులు నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపులా కచ్చా డ్రెయిన్ తీయించి, వెట్‌మిక్స్ గ్రావెల్‌తో గుంతలను పూడ్చి చదును చేయించారు.

ఎల్‌సీసీ భూమిలో ప్రవేశిస్తే చర్యలు

జంగారెడ్డిగూడెం: పంగిడిగూడెంలోని ఎల్‌సీసీ భూముల్లోకి ప్రవేశించి దున్నుతున్నారన్న సమాచారంతో అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని అడ్డుకున్నారు. పంగిడిగూడెంకు చెందిన వెంకటేశ్వరరావు, మరికొందరు గ్రామంలోని ఎల్‌సీసీ భూములను దున్నుతుండగా రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు అడ్డుకున్నారు. ఎల్‌సీసీ భూముల్లోకి ప్రవేశించవద్దని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ భూమి విషయంలో తహసీల్దార్ కె.స్లీవజోజి ఇప్పటికే కలెక్టర్‌కు లేఖ రాశారని, కలెక్టర్ ఉత్తర్వుల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

విద్యార్థులకు టీకాలు

జంగారెడ్డిగూడెం: స్థానిక దామోదర సంజీవయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వ్యాధి నిరోధక టీకాలు అందజేశారు. ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు టెటనస్ డిఫ్తీరియా టీకాలను వేసినట్టు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో టీకా పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా వైద్యారోగ్య సిబ్బందిని అభినందించారు.

వ్యాపార రంగంపైనా దృష్టి పెట్టాలి

జంగారెడ్డిగూడెం: విద్యార్థులు ఉద్యోగాల్లోనే కాకుండా వ్యాపార రంగం వైపు కూడా దృష్టి పెట్టాలని సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ ఎన్.ప్రసాద్‌బాబు సూచించారు. స్థానిక సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఏర్పాటుచేసిన ఎంట్రప్రెన్యూర్‌షిప్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంఎస్‌ఎంఈ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రెన్యూర్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఐక్యూసీ కోఆర్డినేటర్ మట్టా మధు, అధ్యాపకులు సీహెచ్ బదరీ నారాయణ, సీహెచ్ రమాదేవి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ హోం మంత్రి దంపతులకు పరామర్శ



నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ద్వారకాతిరుమల: మాజీ హోం మంత్రి, వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తానేటి వనిత, శ్రీనివాస్ దంపతులను ఆ పార్టీ మండల నాయకులు తాడేపల్లిగూడెంలోని వారి నివాసంలో గురువారం పరామర్శించారు. శ్రీనివాస్ తండ్రి బాబూరావు ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో వనిత దంపతులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరిలో పార్టీ నేతలు పి.వాసు, పి.అనిల్, డి.బంగారమ్మ, ఎం నాగమణి తదితరులు ఉన్నారు.

మునిగిన పంట పొలాలు

పోలవరం రూరల్: గోదావరి ఎగపోటు నీటితో పాటు కొండవాగుల నీరు చేరడంతో పోలవరం ప్రాంతంలో పంట చేలు నీట మునిగి, చెరువులను తలపిస్తున్నాయి. కడెమ్మ స్లూయిజ్ నుంచి గేట్లు పూర్తిగా మునిగిపోవడంతో వరదనీరు సుమారు 2 మీటర్లు ఎగదన్ని పంట పొలాలు పూర్తిగా ముంపునకు గురయ్యాయి. వరద పూర్తిగా తగ్గితే తప్ప పంట పొలాలు తేరుకునే పరిస్థితి లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అంగన్‌వాడీల ఆగ్రహం



జంగారెడ్డిగూడెం : ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

- సమస్యలపై బ్లాక్‌డే
- మండల కేంద్రాల్లో ధర్నా, మానవహారం

జంగారెడ్డిగూడెం: అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం బ్లాక్ డే నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు ధర్నా చేశారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఎఫ్‌ఆర్‌ఎస్‌ఎఫ్ రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇచ్చి, గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు పి.సూర్యారావు, ప్రాజెక్టు అధ్యక్షులు జి.విమల, సుబ్బాయమ్మ, లక్ష్మీదేవి, సత్యవేణి, శిరోమణి, షకీలా, మున్సిపల్ నాయకులు బి.బాలరాజు, వి.గోపి తదితరులు పాల్గొన్నారు.

ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో..

చింతలపూడి : అంగన్‌వాడీలు నల్ల చీరలను ధరించి స్థానిక ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో మానవ హారంగా ఏర్పడ్డారు. తమ డిమాండ్లు నెరవేర్చాలని నినాదాలు చేశారు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీఐటీయూ ప్రాజెక్ట్ నాయకురాలు సరోజిని, ఎ.సరళా దేవి, ఝ.అరుణ, ఆ.పణివర్ధిని, నాయకులు కవిత, హేమలత, జగదీశ్వరి, పాపారత్నం, ఏఐటీయూసీ నాయకులు ఎ.అంజమ్మ, సీఐటీయూ మండల కన్వీనర్ సత్తా వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

అంబేడ్కర్ సెంటర్‌లో..

టి.నరసాపురం: స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. తహసీల్దార్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. యూనియన్ కార్యదర్శి సీహెచ్ మాణిక్యమ్మ, సీఐటీయూ మండల కార్యదర్శి అనుమోలు మురళి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల మానవహారం

కొయ్యలగూడెం: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా చేశారు. మానవహారంగా ఏర్పడ్డారు. డిప్యూటీ తహసీల్దారు వైవీవీ లక్ష్మీ కుమారికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ నాయకులు శుక్లబోయిన రాంబాబు, ఐసీడీఎస్ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలు ఎం గంగారత్నం, కమిటీ సభ్యురాలు బి.భాగ్యలక్ష్మి, సెక్టర్ కమిటీ సభ్యులు మోహన, లక్ష్మి, నాగమణి, కె.శాలిని, మేరీ, షేక్ నూర్జన్, పి.శారద, అడప జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పోలవరంలో నిరసన

పోలవరం రూరల్: పోలవరం గ్రామంలో అంగన్‌వాడీలు నల్ల చీరలు ధరించి మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో సత్యవేణి, పీఎల్‌ఎస్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరులో..

కుక్కునూరు: అంగన్‌వాడీలు స్థానిక ప్రధాన సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు బాడిస సుజాత, సున్నం పార్వతి, అన్నపూర్ణ, భవాని, వందన, రాజమ్మ, రోజా, ఆర్‌వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమలలో..

ద్వారకాతిరుమల: అంగన్‌వాడీలు, హెల్పర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక శివాలయం ఆర్చిగేటు కూడలిలో మానవహారం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. డిప్యూటీ తహసీల్దార్ దుర్గా మహాలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కోశాధికారి తులసి, ప్రాజెక్టు కార్యదర్శి అనంతలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అంగన్‌వాడీల జీతాలు పెంచుతామని ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ధర్నాకు సంఘీభావంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు పాల్గొన్నారు. యూనియన్ మండల నాయకులు హేమలత, సత్యప్రియ, నాగలక్ష్మి, సుష్మ తదితరులు పాల్గొన్నారు.



చింతలపూడి : ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు



టి.నరసాపురం : అంబేడ్కర్ సెంటర్‌లో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు



కొయ్యలగూడెం : మానవహారంగా ఏర్పడిన అంగన్‌వాడీలు



పోలవరం రూరల్ : గ్రామంలో అంగన్‌వాడీల నిరసన



కుక్కునూరు : నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు



ద్వారకాతిరుమల : శివాలయం ఆర్చిగేటు కూడలిలో మానవహారం

హామీల అమలులో 'కూటమి' విఫలం



డీఎన్ రావు పేట గ్రామంలో నిర్వహిస్తున్న బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం



మల్లాయిగూడెం గ్రామంలో క్యూ ఆర్ కోడ్ పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు



లింగగూడెం గ్రామంలో పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

- వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు జానకిరెడ్డి
- గ్రామాల్లో బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమాలు

చింతలపూడి : కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు జగ్గవరపు జానకి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం చింతలపూడి మండలం మల్లాయిగూడెం, డీఎస్‌రావు పేట, లింగగూడెం గ్రామాల్లో బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రబాబు మోసాలు వివరించే క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను విడుదల చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ రమేష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన గ్రామ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించారు. డీఎస్‌రావుపేటలో జానకిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల్లో ఏదో విధంగా గెలవాలన్న ఉద్దేశంతో ఆలవికాని హామీలు ఇచ్చారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని వివరించారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నీరజ సుధాకర్, మహిళా ప్రెసిడెంట్ చింతం, సోషల్ మీడియా కన్వీనర్ నరసింహారావు, గ్రీవెన్స్ సెల్ దాస్, మండలం క్రిస్టియన్ మైనారిటీ సెల్ గొంది రాజు, ప్రగడవరం సర్పంచ్ భూపతి, ఎంపీటీసీ నాగలక్ష్మి రమేష్, కిషోర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లాయగూడెం, లింగగూడెం గ్రామాల్లో..

మోసానికి సీఎం చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ లాంటివారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎస్ రమేష్ రెడ్డి ఆరోపించారు. మల్లాయగూడెం, లింగగూడెం గ్రామాల్లో పార్టీ గ్రామ విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించడానికి బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం గ్రామ గ్రామానా నిర్వహిస్తున్నామని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అరకొరగా అమలు చేస్తూ పాలకులు ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి, ఎంపీపీ బి.రాంబాబు నాయక్, జెడ్పీటీసీ నీరజా సుధాకర్, రాణి, మండల కార్యదర్శి బాబూరావు, యూత్ ప్రెసిడెంట్ సురేష్, జగన్నాథం, జోషి, ధర్మారావు, పచ్చిగోళ్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ సింగగూడెం కమిటీ ఎన్నిక



లింగపాలెం : సింగగూడెంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం

లింగపాలెం: వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు అనపనేని శాంతారావు ఆధ్వర్యంలో మండలంలోని సింగగూడెంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. పార్టీ గ్రామ అధ్యక్షుడిగా కొప్పుల వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా బొంతు ప్రసాద్, కేదాసి లక్ష్మణ, పచ్చిగొళ్ల ఉదయ్, సేవ ప్రభాకర్, కార్యదర్శులుగా శ్రీకాకుళ్ల పుల్లయ్య, శ్రీను బాషా, బోరంచు రవీంద్ర, విజయరాతి రాంబాబు, పరసరాము ఎన్నికయ్యారు. పార్టీని మరింత పటిష్ఠ పరిచేందుకు కృషి చేస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది. కార్యక్రమంలో నాయకులు కోటగిరి హరీష్ బాబు, కోటగిరి ధీరజ్ కృష్ణ, ఓబిళ్లనేని ప్రభాకర్ రావు, సేవా రాజేష్, పామర్తి సుబ్బారావు, కాకాని, లింగపాలెం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు చీదరాల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానం అమలు చేయాలి



పోస్టర్ విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

జంగారెడ్డిగూడెం: 2003 డీఎస్సీ వారికి కేంద్ర ప్రభుత్వం పాత పింఛన్ ఇవ్వాలని కోరుతూ ఈ నెల 25న విజయవాడలో ధర్నా చౌక్‌లో ధర్నా చేయనున్నట్టు 2003 డీఎస్సీ ఫోరం, ఏలూరు జిల్లా కన్వీనర్ ఎస్ ఏసురత్నం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మెమో 57లో 2004 ముందు నోటిఫికేషన్ల ద్వారా జాయిన్ అయిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధాన అమలు చేయాలని పేర్కొందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నేటికీ వారికి పాత పెన్షన్ విధానం అమలు చేయకుండా కొత్త పెన్షన్ విధానంలోనే ఉంచిందని తెలిపారు. 2003 డీఎస్సీ వరకు వెంటనే పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ధర్నా పోస్టర్‌ను విడుదల చేశారు. ఏపీ సీపీఎస్‌ఏ రాష్ట్ర కార్యదర్శి ఆర్ నారాయణ దుర్గారావు, యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎంపీ శ్యాంబాబు, ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఐవీ రత్నం, బీటీఏ రాష్ట్ర నాయకులు బి.రామారావు, మండల అధ్యక్షుడు కె.రాజా, యూటీఎఫ్ మండల కార్యదర్శి టి.రామకృష్ణ, పవన్, మస్తాన్ వలి, నాగార్జున, రాంబాబు, సుభాషిని, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జంగారెడ్డిగూడెం: స్థానిక ఏలూరు రోడ్డు, సూర్య కాలేజ్ రోడ్డు, పేరంపేట రోడ్డు, మసీదు సెంటర్, రామచంద్రాపురం ఏరియాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో విద్యుత్ ఉండదు. వేగవరం ఫీడర్ పరిధిలో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు.

చింతలపూడి: లింగపాలెం, పట్టాయిగూడెం, టి.నరసాపురం, చింతలపూడి టౌన్, రేచర్ల టౌన్, రేచర్ల ఏజీఎల్, వెంకటాద్రిగూడెం, గణిజర్ల ఫీడర్ల పరిధిలో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు.

టి.నరసాపురం: స్థానిక సబ్‌స్టేషన్, మక్కినవారిగూడెం పరిధిలో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది.

కొయ్యలగూడెం: చిన్నాయిగూడెం ఫీడర్, సబ్‌స్టేషన్‌ల పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు. కాగా, వ్యవసాయ విద్యుత్ ఉదయం 04 నుంచి 08 గంటల వరకు సరఫరా ఉండదు.

పోలవరం రూరల్: పోలవరం పరిధిలోని పోలవరం, రామయ్యపేట, కృష్ణారావుపేట గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు.

లింగపాలెం: రంగాపురం టౌన్, ఆశన్నగూడెం టౌన్, కె.గోకవరం ఫీడర్ల పరిధిలో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ అహ్మద్‌ఖాన్ తెలిపారు.

సంక్షిప్తంగా

విద్యార్థులకు కంటి పరీక్షలు

కొయ్యలగూడెం: మండలంలోని పరింపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యర్రంపేట ఎంపీపీ ఎలిమెంటరీ స్కూళ్లలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కొయ్యలగూడెం ప్రభుత్వ ఆసుపత్రి కంటి వైద్యుడు సీహెచ్ చక్రవర్తి, బృందంలోని సభ్యులు 130 మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో ఏడుగురికి దృష్టిలోపం ఉన్నట్టు గుర్తించారు. వీరికి ఉచితంగా కళ్లజోళ్లు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఏలూరు వారు సమకూర్చుతారని చక్రవర్తి తెలిపారు. ఉపాధ్యాయులు ఎ.విక్టర్, సూపర్‌వైజర్ మంగారావు, ఎంఎల్‌హెచ్‌పీ సాగర్, ఏఎన్ఎం సుజాత, కనకం పాల్గొన్నారు.

అనుమతి తప్పనిసరి

చింతలపూడి : వినాయక విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసు అనుమతులు తీసుకోవాలని సీఐ కె.క్రాంతి కుమార్ అన్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయం ఆవరణలో గురువారం మహిళ పోలీసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ స్థానికులకు ఇబ్బందులు కలగకుండా విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని, మండపాలకు విద్యుత్ సరఫరా విషయంలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలన్నారు. చింతలపూడి ఎస్సై సతీష్ కుమార్, ధర్మాజీగూడెం ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల వెతలు



ఫిర్యాదు చేయడానికి వచ్చిన దివ్యాంగులు

కొయ్యలగూడెం: సెప్టెంబర్ నుంచి పెన్షన్లు రద్దు చేస్తున్నామని ప్రభుత్వం నోటీసులు ఇవ్వడంతో పలువురు దివ్యాంగులు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి వచ్చారు. అన్ని అర్హతలూ తమకు ఉన్నా అనర్హులుగా ఎందుకు నిర్ధారించారంటూ అధికారులను నిలదీశారు. కొయ్యలగూడెంకి చెందిన వితంతువు, 90 శాతం వికలాంగురాలైన డిమ్మెల పద్మజ తనకు ధ్రువీకరణ పత్రం ఉన్నా అనర్హురాలిగా పేర్కొన్నారని వాపోయింది. వచ్చే నెల నుంచి పింఛన్ నిలిపివేస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారని తెలిపింది. తనకు న్యాయం చేయాలని పలువురు లబ్ధిదారులు ఎంపీడీఓ కె.కిరణ్‌కుమార్‌కు దరఖాస్తులు అందజేశారు. సుమారు 15 మందికి పైగా దరఖాస్తులు చేసుకోగా 116 మందికి అధికారికంగా, 200 మందికి పైగానే లబ్ధిదారులకు అనధికారికంగా పింఛన్లు రద్దయినట్టు తెలిసింది.

సమన్వయ సమావేశం

బుట్టాయగూడెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై 2024 – 25కు సంబంధించిన 17వ విడత సామాజిక తనిఖీ నిర్వహణకు సోషల్ ఆడిట్ బృందం అన్నిశాఖల అధికారులతో సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ కె. జ్యోతి మాట్లాడుతూ మండలంలో చేపట్టిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించాలన్నారు. ఏపీఓ ఎం స్వర్ణకుమారి, సోషల్ ఆడిట్ ఎస్ఆర్‌పి తిరుపతి పాల్గొన్నారు.

పరిహారం చెల్లించండి

కుక్కునూరు: ప్రతి ఏటా గోదావరి వరదలకు గ్రామం చుట్టూ నీరు చేరి ముంపునకు గురవుతున్నా కొండిన్యముక్తి గ్రామాన్ని 45 కాంటూర్ అంటూ పరిహారం చెల్లించలేదని గ్రామస్తులు వాపోయారు. గురువారం ఆ గ్రామాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డిని తమ గ్రామాన్ని 41.15 కాంటూర్ పరిధిలో చేర్చాలని కోరారు. మద్దిపాడు ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన పునరావాస సహాయక కేంద్రానికి తరలివెళ్లాలని వారికి జేసీ సూచించారు. కుక్కునూరు, వింజరం గ్రామాల చుట్టూ కూడా వరద నీరు చుట్టుముడుతుందని తమను కూడా 41.15 కాంటూర్ పరిధిలో చేర్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

శాంతి ర్యాలీ

జంగారెడ్డిగూడెం: ప్రపంచ శాంతిని కోరుతూ మానవత ఆధ్వర్యంలో గురువారం జంగారెడ్డిగూడెంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. మానవత అధ్యక్షులు అల్లూరి రామకృష్ణ అధ్యక్షతన, తుట్టగుంట మధుకుమార్ పర్యవేక్షణలో స్థానిక అశ్వారావుపేట రోడ్డు బాలుర హైస్కూల్ నుంచి విద్యా వికాస్ కిడ్స్ క్యాంపస్ వరకు ర్యాలీ నిర్వహించారు.

వైభవంగా మహా పూర్ణాహుతి



ద్వారకాతిరుమల: శ్రీవారి దత్తత ఆలయమైన లక్ష్మీపురం ఆలయంలో మూడు రోజుల శ్రీనివాసుని దివ్య పవిత్రోత్సవాలు గురువారం ముగిశాయి. ఆలయంలో పవిత్రావరోహణ, పూర్ణాహుతి, మహా శాంతి హోమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఉంచి ప్రత్యేక పుష్పాలంకారాలు చేశారు. ఆలయ పండితులు, అర్చకులు స్నపన, తిరుమంజనాలను జరిపి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మూల విరాట్, పద్మావతి, ఆండాళ్ అమ్మవార్లపై, ఇతర దేవతామూర్తులపై ఉంచిన దివ్య పవిత్రాలను తొలగించారు. యాగశాలలో మహా పూర్ణాహుతి వేడుకను వైభవోపేతంగా నిర్వహించారు.

వరలక్ష్మీ వ్రతాలకు ఏర్పాట్లు పూర్తి

ద్వారకాతిరుమల: ఆఖరి శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని శ్రీవారి దివ్య క్షేత్రంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయ తూర్పు రాజగోపుర ప్రాంతంలోని అనివేటి మండప ప్రాంతాన్ని సిబ్బంది సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. అమ్మవారిని వేంచేపు చేసేందుకు మండపంలో ప్రత్యేక వేదికను నిర్మించారు. వేదిక ముందు మహిళా భక్తులు కూర్చునేందుకు వీలుగా గ్రీన్, రెడ్ మ్యాట్‌లను ఏర్పాటు చేశారు. తూర్పురాజగోపురం – అనివేటి మండపం మధ్యలో షామియానా పందిళ్లు నిర్మించారు. శుక్రవారం ఉదయం 9.30 గంటల నుంచి నిర్వహించే సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో ముత్తైదువలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ఈఓ ఎన్‌వీ సత్యనారాయణ మూర్తి కోరారు. పూజా సామాగ్రిని దేవస్థానమే ఉచితంగా అందిస్తుందని తెలిపారు.

శివయ్యకు రుద్రాభిషేకం

ద్వారకాతిరుమల: క్షేత్రపాలకునిగా విరాజిల్లుతోన్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయంలో శివదేవునికి ఏకాదశ రుద్రాభిషేకం గురువారం మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నేత్రపర్వంగా నిర్వహించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు, పండితులు గర్భాలయంలో కొలువైన శివదేవునికి వేద మంత్రోచ్చరణలతో రుద్రాభిషేకం చేసి, హారతులిచ్చారు. భక్తులు స్వామివారిని దర్శించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. రాత్రి గంగా, పార్వతీ సమేత శివదేవుడు నంది వాహనంపై క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు. ఈ వేడుక భక్తులకు నేత్రపర్వమైంది.

శివయ్యకు పల్లకీ సేవ

జంగారెడ్డిగూడెం: స్థానిక విజయదుర్గమ్మ ఆలయంలో శివపార్వతులకు మాసశివరాత్రి పురస్కరించుకుని పల్లకీ సేవ నిర్వహించారు. పట్టణ పురవీధుల్లో స్వామి, అమ్మవార్లను ఊరేగించారు. ఆలయ శాశ్వత కమిటీ చైర్మన్ మారిశెట్టి రాధాకృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

బుట్టాయగూడెం: మండలంలోని మారుమూల గ్రామమైన కామవరం సమీపంలో కొలువైన గుబ్బల మంగమ్మ, దుర్గమ్మ, నాగేంద్రస్వామిల నూతన ఆలయ నిర్మాణాలకు గురువారం శంకుస్థాపన చేశారు. ఆలయ పీఠాధిపతి వర్సా పుల్లారావు దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కోర్సా రాంబాబు, మొడియం రమేష్, గోగుల రవి, తదితరులు పాల్గొన్నారు.